"ఓదినా ప్లీజ్...వొక్క వంద రూపాయలు." పలకలేదు సరస్వతి.

"పావం...ఆముసలాయనకు చాలా రక్తం పోయింది. అంబే ద్కర్ కాలేజీ ముందు చౌరస్తాలో జరిగిన ప్రమాదం. వెంటనే రక్తం యెక్కించకుంటే బ్రతకడన్నాడు డాక్టర్. వోబాటిల్ రక్త మైనా అందించగల్గాలి. అర్జంటుగా బ్లడ్ బ్యాంకుకు వెళ్లాలి. దయచేసి కాదనకు!"

"చూడు సత్యం! నా సంగత్తెలిసీ మళ్లీ యెందుకడుగుతావ్? నీ వెర్రి ఆదర్శాల కోసమనవసరంగా వందరూపాయలకు నీళ్లొదుకునేంత పిచ్చి దాన్ని కాదు! బయల్దేరావ్ మహా ఆదర్శ వాదివి. అంతగా నీ పరోపకారత్వానికి...ఆ కట్టుకోబోయే పుణ్యాని కి వెచ్చించాల్సింది నీ సంపాదనని మాత్రమే. అంతేగాని మీ అన్న కష్టార్జితాన్ని కాదు! నిరుద్యోగి వైన నీవు తోబుట్టువయిన పుణ్యానికి ఆయనింకా నీకు తిండీ బట్టా నడవటమే గగనం! యింకా యిలాంటి అర్థం లేని పనులకు డబ్బు కావాలంటే యెలా?"

"అదేం మాట వొదినా? తోటి మనిషి, ఆపదలో వుంటే?"

"అవునయ్యా...అదే నేనూ అడుగుతున్నాను. రోడ్డుమీది ఆ పెద్తున్న వాళ్లందర్నీ వరండాలో పడుకోబెట్టాడు. తానెంత అరిచి మొత్తుకున్నా వినక చలికి వణుకుతున్నా రంటూ...యింట్లోని యిస్త్రీ దుప్పట్లతో సైతం పట్టు కెళ్లి మరీ కప్పాడు."

"మరీ యింత విడ్డూర మెక్కడైనా వుంటుందా? ఆ అలగా జనాన్నిలా నెత్తి నెక్కించు కుంటాడా?" అంటూ రుస రుస మంటున్న తనకి భర్త సర్దిచెబుతూ...

"పోన్లే సరస్వతీ... వాడి పిచ్చివాడిది! నా మొహం చూసైనా వాణ్ణి క్షమించు! అమ్మా నాన్నా పోయి అన్నే సర్వస్వంగా మిగిలి వున్నవాడు! అభిమాన వంతుడు...యేమైనా అంటే బాధపడతా డు. మళ్లీ యింటి మొహంకూడా చూడడు!"

అంటూ గడ్డంపుచ్చుకు భర్త రామం తన్ను బ్రతిమాలగా పైకి శాంతం వహించింది తను అప్పుడు కూడా!

కాని... కాని...యిలాంటి వెన్నని? యెన్నాళ్లని యీ మనిషితో వేగడం. డిగ్రీ పూర్తి చేసినా వొక్క వుద్యోగంలో కూడా స్థిరంగా నిలబడలేదింత వరకూ! యెంతో ప్రయాస పడి యెన్నో వుద్యోగాలిప్పించినా తనకు వాళ్లు నచ్చక, వాళ్లకు తను నచ్చ నూటు బూటిప్పి చేనేత ధరించినట్లుగా!" అంటాడు ద్వేగంగా!

"సరి సరి... యీ సత్తెకాలం మనిషికి జన్మలో యింక వుద్యోగం దొరకటం దుర్లభం! పెట్టి పోషించటం తప్పదులా వుంది చెట్టంత మనిషిని! అదీ తనొక్కడినే కాదు... తరచూ తన కంపెనీగా... యెక్క డెక్కడి వెధవల్నో పిల్చుకొస్తాడు...

ఖర్మ... ఖర్మ... తప్పుతుందామరి.... మరీ అన్నగారి మెతక దనంతో పెట్రేగి పోయాడు! వండి వడ్డించక చస్తుందా?

యెవుడైనా వొళ్లుమండి,

"నీ వొక్కడికైతేనే వుంది అన్నం!"

అని తనం టే...


ఆకాసింత అన్నం ఆ వచ్చినవాడికి పెట్టించి... తానో గ్లాసుడు నీళ్లు గట గటా త్రాగేయటం....

అది లేదన్న నాడేమో ఆ ఆకలి మొహాన్ని వేలాడేసుకునే... ఆ వచ్చిన వాడితో సహాయెక్కడికో వెళ్లి పోవటం... షరా మామూలే!

"అయ్యో... పొద్దుట్నుండీ తిండీ తిప్పల్లేక యిల్లు చేరిన వాణ్ణి వెళ్ల గొట్టావా సరస్వతీ?"

# మనిషిలో మనిషి

— కె. వీణారెడ్డి



ప్రమాదం చూసిన వాళ్లంతా తోటి మనుషులు కారా? ఇంతెందుకు? వైద్యం చేయాల్సిన డాక్టర్లు తోటి మనుషులు కాలేక పోయారా? వాళ్లకంతా లేని యీ పనికిరాని పరోపకార పరాయణత్వం నీకు మాత్రం యెందుకంట? నల్గురి తోపాటూ నువ్వు నడవక, నారాయణా అంటూనూ...?

"మనసులో నుండి రాకపోయాక ఆ నారాయణా అన్న పేరెందుకులే వొదినా వుచ్చరించటం?"

"అంతా నీలాగే వుంటే యీ కుటుంబాలింక బాగు పడ్డట్టే!"

"అందరూ అలాగే వుంటే కుటుంబాలేం ఖర్మ రాజ్యమే రామరాజ్యమవుతుంది! అది సాధ్యమవుతుందో లేదో యీ కాలంలో చెప్పలేను గాని, అందరూ అలా లేకుంటే మాత్రం మరీ రాక్షస రాజ్యమై పోతుందని మాత్రం చెప్పగలను! అయినా నీతో వాదిస్తూ కూర్చునే టైం లేదమ్మానాకు...ఇవ్వనన్నా వ్...సరే నా తంటాలేవో నేనే పడ్తాను లే....!"

గబ గబా బయటకు పరుగెత్తాడు వచ్చినంత వేగంగానే సత్యం.

"హు...టైం లేదట.... చేస్తుంది గొప్ప కలెక్టరుద్యోగమై పోయి నట్టు! యెన్నిసార్లు చెప్పినా విన్పించుకోడు! మొన్నటికి మొన్న యేం చేశాడని? యెదురుగా వున్న ఆ పనివాళ్ల పూరిల్లు వర్షంలో కుప్పకూలి పోయిందని. యేడ్పులు పెడబొబ్బలు

క...చక్కారిజైన్ చేసి యింటి మొహం పట్టటమే!

చివరికి...చివరి యత్నంగా వాళ్లన్న మంచి వుద్యోగమంటూ తెలిసిన వో ఆఫీసర్‌ను బ్రతిమాలి బామాలి జాయిన్ చేయి స్తే... ముచ్చటగా మూణ్ణాళ్లా డ్యూటీ వెలగబెట్టి...ఆ ఆఫీసరొట్టి లంచగొండి...చెంచా గాళ్లను తప్ప శ్రమజీవులను, తెలివి పరులను మోసగించే దగుల్బాజీ వెధవంటూ స్ట్రైకులూ నినాదా ల్తో దానికీ తిలోదకాలొదిలాడు!

"అదేమిటయ్యా?" అంటే.

"మంచికీ మానవత్వానికి కట్టే సమాధులకు రాళ్లు నేను మోయలేను వొదినా ఆ నాల్గురాళ్ల కాశపడి! స్వచ్ఛందమైన సంపాదనతో వొక్కపూట కడుపు నింపుకున్నా సరే! అదీ లేక ప్రాణం పోయినా సరే... ఆ సంతృప్తిలోనే స్వర్గముంది.. ప్రతివాడికీ అది స్వానుభవంలో యెదురైతే మటుకు!"

"యే కాలంలో వుండి మాట్లాడ్తున్నావ్ తండ్రీ?" అతడి మాటలకు చిరాగ్గా తానడ్గొస్తే...

"కాలం యేదైనా ధర్మ మొకటే వొదినా? మనిషిలోని ఆనంద విషాదాలొకటే! పైపైని మెరుగుల కోసం మనిషెంతకాలం నటించినా...చివరికి...యే కొద్దికాలమైనా...యేదో ప్రశాంతతనూ, ఆత్మశాంతినీ కోరి అంతరాత్మలోకి ప్రవేశించక తప్పదు, విదేశీ

అంటూ... వాపోయే భర్తను చూస్తూ కోపం బుస్సున పొంగేది తనలో!

"ప్రతి అడ్డమైన వెధవలకూ వండి వార్చటాని కిదేం ధర్మ సత్రంకాదు!"


అంటూ విసుక్కు నేది!

అయినా... అంతటితోనే సరిపోతేనా? తానో లక్షాధికారి బిడ్డ అయినట్టు ఆ తీరూ అదీనూ...

"లక్షలతోనే పనిగాదు వొదినా... లక్ష్యం... లక్ష్యముండాలి గాని..." అంటాడు!

యెక్కడేం ప్రమాదం జరిగినా... కాలనీలో యెవరికేం పనులు కాలేదన్నా.. చదువురాని వారికేరాత కోత లవసర మైనా... నేనున్నానంటూ ముందు కురుకుతాడు తిండీ తిప్పలు మరిచి... డబ్బుల్లేని సంగతీ మరిచి!

"దమ్మిడీ ఆదాయం లేని ఆ శ్రమదానం వల్ల ఫలితమేమిటి సత్యం బాబూ!"



అక్కడికీ... వుండలేక తానంటూనే వుంటుంది!

"ప్రాణమైనా తృణప్రాయం... నమ్మిన ఆదర్శాల ముందు! అంతేగాని... వెధవది గుక్కెడు ప్రాణాల కోసం చక్కని ఆదర్శాల్ని మనిషికీ, మనిషికి మధ్యనుండాల్సిన మమతానుబంధాల్ని పణంగా పెట్టడం అమానుషం" అంటున్న అతడి మాటల్ని విధిలేక వింటూనే వుంటుంది.

యెలా సర్దుకోవాలి? యెంతకాల మిలా భరించాలి? యీ బుద్ధిలో మార్పెలా కల్గించాలి? అది సాధ్యమా?

అనుకుంటూ తలకొట్టు కుంటున్నంతలోనే మళ్ళీ కొట్టుకుంది తలుపు టక... టక?!

తలుపు తెరిచింది సరస్వతి మొహ భావాల్ని మార్చు కుంటూ!

యెదురుగా సత్యం... మళ్ళీ ప్రత్యక్షం! ఆమెలో అణగారిన వూహలన్నీ తలెత్తాయి. కళ్లలో ఆ భావాల్ని నింపు కుంటూనే నఖశిఖపర్యంతం తనతణ్ణి గమనించిందొక్క సారిగా!

రేగిన జుట్టు, చెమటతో ముద్దైన వొళ్లు, మట్టి కొట్టుకున్న దుస్తులు... యెక్కడో యేమేకుకో... యేముళ్లకంచెకో తట్టుకుని నిలువునా చీరుకు పోయిన యెడమ కాలి ప్యాంటు కొన... చెప్పుల్లేని కాళ్లూ... నీరసించిన కళ్లూ!

"ఒదినా... దయచేసి..."

"అమ్మా... పిడికెడన్నం..."

బిచ్చగాడి వైనాన్ని కళ్లముందు నిలిపిన ఆ అవతారాని కేవగింపు కల్గింది సరస్వతిలో.

"యెందర్నో అడిగి చూశాను తెల్సిన వాళ్లను... యెక్కడా అప్పు పుట్టులేదొదినా! నువ్వేశరణ్యాం... కాదంటే... పాపం... ఆముసలాయన ప్రాణం హరీమనటం ఖాయం! కూడావున్న... భార్యకాబోలు ఆ ముసలామె బాధ చూడలేకుండా వున్నాను! మన ప్రయత్నలోపముండకూడదు... ఆపైన దైవ నిర్ణయం! ప్లీజ్... అర్థం చేసుకోవూ?"

"చెబుతుంటే నీక్కాదుటయ్యా? దారిన పోయే ప్రతి దాన య్యకోసమిలా తగలెయ్యటానికి నాయిల్లేంటంకశాల గాదు!"

"మరెలా వొదినా?"

"యెలా అంటే యెలా? నీ వుద్దేశాలు మార్చుకో! అంతేగాని నీ పిచ్చి ఆశయాలకు... కొఱగాని వెఱ్ఱి వేషాలకు నాకు బాధ్యతంటగడతావా? నా పిచ్చితో నేనే చస్తానంటే నీ యిష్టం... కాని... చూడు నాయనా... డబ్బునిలా తగలేసేముందు డబ్బు విలువ తెల్సుకో! అదెలా సంపాదించాలో నేర్చుకో! అన్నట్టు వోపని చెయ్! నీ నీతీ నియమాలకు భంగంరాకుండా మడి గట్టుకొని మరీ వో నాల్గు వీధులడుక్కో! ఆ సంపాదించిన డబ్బాత్మశాంతిగా ఖర్చుపెట్టుకో! యిదిమాత్రం నీ స్వార్జితం కాదు... వచ్చుగా వున్నామని కచ్చుగా వేధించక మమ్మల్నిలా బ్రతకనీ!"

విన విసా యింట్లోకి వెళ్లిపోయింది సరస్వతి యిన్నాళ్ల అక్కసునంతా బయట పెట్టుకుంటూ... అభిమానాన్ని దెబ్బ తీసే అస్త్రాన్ని ప్రయోగిస్తూ!

ఆవేశంతో ఆమె గుండెలు యెగిసి పడ్తున్నాయి. "మరేం చేయను? యెన్నాళ్లీ భాగోతాన్ని సహించను? దెబ్బతో బుద్ధైనా తెచ్చుకుంటాడు... లేదా పీడా విరగడై మళ్లీ కంటికన్పించ కుండానైనా పోతాడు!"

హృదయాన్ని తేలిక పర్చు కుంటూ అనుకుంది సరస్వతి.

• • •

సరస్వతీ సత్యం కన్పించడేం?"

"యేమో..."

"ప్రొద్దుట్నుండీ రానేలేదా?"

"ఊహూ"

"యెక్కడి కెళ్లాడు? నువ్వేమైనా అన్నావా?" తలడ్డంగా వూపిందామె.

"యెక్కడ తిరిగినా... యెలా తిరిగినా... కనీసం వూటకింత కూటికైనా యింటికి రాని నీడి బ్రతుకెలా తెల్లారి పోతుందో? మంచి అంటూ మెచ్చలేని, చెడు అంటూ తిట్టలేని మాములు మనిషిని..."

బాధగా అనుకుంటూనే వున్నాడు రామం అంతలో టెలిఫోన్ పిలుపు!

"యెక్క ణ్నుండండీ?"

కుతూహలంగా సరస్వతీ అడిగిన ప్రశ్నకు... "రాధా నర్సింగ్ హోం నుండి.... డాక్టర్‌గారు! ఓ పేషెంటు తాలూకూ ఎవరో వ్యక్తి స్పృహ లేని స్థితిలో ఆస్పత్రి మెట్లపై పడిపోయాడట! జేబులో చూడగా నావిజిటింగ్ కార్డ్ దొరికిందట! ఆ అడ్రస్‌కి ఫోన్ చేశాడు డాక్టర్!"

"ఇంకేం? ఆపదలో పడిపోయిన ఆ ఆపద్బాంధవుడు అక్షర సత్యంలా మీ తమ్ముడు గారే అయి వుంటారు! యే దిక్కుమాలిన అలగా జనాన్నో హాస్పిటల్లో చేర్పించి వుంటాడు! తిండీ తిప్పల్లేక తనూ పడిపోయి వుంటాడు! అన్నగారు వెళ్లి సేద దీర్చి నీరాజనాలిచ్చి యింటికి తీసుకురండి సగౌరవంగా!"

"అపహాస్యానికిది సమయంకాదు సరస్వతీ... బయల్దేరు!"

కోపం రామం స్వరంలో!

"ఊహూ... నేను రాలేను... తలనొప్పి బాబూ!" మంచంపై వాలబోతున్న భార్యను బలవంతంగా రెక్కపట్టుకు లేవదీశాడు.

"చూడు సరస్వతీ... పంతాలు పట్టింపుల కిది తరుణం కాదు. నువ్వూ నేను తప్ప వాడి కెవరున్నారు? వాడి పరిస్థితెలా వుందో? తెగిన గాలి పటం వంటి వాడి జీవితం... యెక్కడ చిక్కుబడిపోతుందో... చివరికెలా అరిపోతుందో?"

బాధగా అంటూ కళ్లొత్తుకుంటున్న భర్తను మరి కాదనలేక మనసులోనే విసుక్కుంటూ చెప్పుల్లో కాళ్లు దూర్చింది సరస్వతి.

• • •

హాస్పిటల్ ముందాగిన రిక్షాలోంచి దిగి... మెల్లగా... డాక్టర్ గారు చూపిన వేపు సాగిపోయారు యిద్దరూ.

ఆ గదిలో... మంచంపై... అమూలగా... యెవరూ? కళ్లు పెద్దవి చేసి చూస్తూ... వొక్కంగలో అక్కడికి చేరుకుంది సరస్వతి.

"అమ్మా..." ఆనందంగా పిలిచింది.

"నువ్వు... నువ్విక్కడా? యిదెలా సంభవం? యేమైంది? యెవరికేమైంది?"

తల్లి భుజాలపై చేతులేస్తూ గాభరాగా అడిగింది. మంచందిగి లేచి నిల్చుంది తల్లి.

"యిటు చూడు సరస్వతీ...

అంటూ తల్లి చూపిన వేపుగా మరల్చిన చూపులు అపస్మారక స్థితిలోని మరిది సత్యంపై వాలాయి. చిత్రంగా చూసింది తల్లి వంక!

"ఇతడి దగ్గర నువ్వెందుకున్నావమ్మా?"

"అదేనమ్మా... చాలా రోజులైందని...మిమ్మల్ని చూడాలని బుద్ధి పుట్టటంతో అనుకోకుండా నేనూ మీ నాన్న యిద్దరం బయల్దేరాం! దురదృష్టవశాత్తూ... యిక్కడికి చేరాక లారీ యాక్సి

డెంట్ పాలయ్యాడు మీ నాన్న!

"యెందుకొచ్చిన గొడవ? యేకాస్త ఏకటించినా పోలీసుల్తో తంటా అనవసరంగా!"

అనుకుంటూ యే వొక్కరూ ముందుకు రాలేని ఆ ప్రాణాంతక స్థితిలో... నా రోదనం రోదసి నంటుతున్న ఆ దయనీయమైన తరుణంలో... యొక్క ఝ్ఝండి దూసుకొచ్చాడో జనంలో నుండీ పుణ్యాత్ముడు! క్షణాల మీద హాస్పిటల్లో చేర్పించాడు. రక్త మెక్కించకుంటే ప్రమాదమన్నాడు డాక్టరు.

"ఆ ప్రమాదం జరిగిన చోట... ఆ ఏడుపులో... ఆ సందడిలో యిల్లు కాలి పోతుంటే చలికాచుకున్నట్లుగా నా డబ్బు నంచీ కాస్త యెవరో కొట్టేశారమ్మా! మాబాధ తనదిగా భావించిన యా అబ్బాయి రక్తం కొనటానికి డబ్బుకోసం యెన్నో తంటాలు పడ్డాడు... చివరకు... బ్లడ్ బ్యాంకులో తన రక్తమమ్మి... ఆ వచ్చిన డబ్బుల్తో మీ నాన్నగారి గ్రూపు రక్తాన్ని కొనుక్కొచ్చి ఆయన ప్రాణాల్ని నా పసుపు కుంకాల్ని నిలిపిన పుణ్యాత్ముడు! కాని... కాని... సరియైన తిండీ తిప్పల్లేని స్థితిలో... తన ఆరోగ్యాన్ని కూడా లెక్క చేయక నీరసించిన శరీరంతో... రక్తాన్ని కోల్పోయిన పరిస్థితిలో... స్పృహ తప్పి పోయాడట... డాక్టర్ చెప్పారమ్మా. మీ నాన్నగారి ప్రమాదస్థితి కోర్చులేక షాకతో పడిపోయిన నేను... ఆయన క్షేమవార్త విని గాని మనుషిని కాలేక పోయిన నాతో!"

అంటూ కళ్లొత్తుకుంటున్న తల్లిని చూస్తూ కంపించి పోయింది సరస్వతి! మెరుపులా తండ్రి దగ్గరకు పరుగెత్తు కెళ్లి... ఆయన వొడిలో తల దూర్చి బావురుమంది.

"యేడు పెందుకు తల్లీ? ఆ దేవుడి దయవల్ల బ్రతికి బయట పడ్డానుగా!"

చేత్తో కూతురి కన్నీరు తుడుస్తూ అన్నారాయన. తెలియని పుద్వేగంతో తల్ల క్రిందులై పోయింది సరస్వతి అంతర్యం!

"డాక్టర్ గారూ... యెలాగైనా మా సత్యం ప్రాణాలు కాపాడండి! యెంత ఖర్చైనా సరే... మా అందరి వొంట్లోని రక్తం తోడి పోసైనా సరే... ఆ అమూల్య ప్రాణాల్ని నిలబెట్టి మమ్మల్ని ధృన్యవంతుల్ని చేయండి!"

మరిది మొహం లోకి చూస్తూ వెక్కి వెక్కి యేడ్చింది సరస్వతి! జరిగిన సంఘటనలన్నీ మళ్లీ కళ్లముందు మెదిలా యొక్క సారిగా!

లోకంలో యిలాంటి వాళ్లు కూడా వుంటారా? వుంటారు... వున్నారు...

మానవతా విలువలు కొరవడ్తున్న నేటి కాలంలో... పిచ్చి వాళ్లుగా, వెఱ్ఱివాళ్లుగా, మూర్ఖులుగా చిత్రీకరింపడే మానవతా మూర్తులకి వారసుడిగా... వున్నాడు కూడా... తనింట్లోనే పంకంలో పద్మంలా తలెత్తి!

ఆ సత్యాన్ని... ఆ నిజాన్ని గ్రహించలేక పోయింది... స్వార్థ ప్రయోజనం కన్పించేవరకూ...

ఆ మానవతా మహా యజ్ఞాన్ని నిర్వహించటంకాదు... కనీసం కళ్లతోనైనా చూడలేక పోయింది!

యెందరో మహాను భావుల... ధన్యజీవుల... (తమకోసం తమవాళ్ల కోసం గాక... రాబోయే తరానిక్కూడా వెలుగు దివిటీ పట్టిన) నిస్వార్థ త్యాగ ఫలితంగా... సంక్రమించిన స్వతంత్రాన్ని నాడు తాను కూడా అనుభవిస్తూ...

కాల గర్భంలో కలుస్తున్నా... మళ్లీ పుడుతూనే వున్న యెందరెందరో గొప్ప వాళ్ల ఆదర్శాల, ఆచరణల ఫలితాల్ని పొందుతూ మనుగడ సాగిస్తూ కూడా...

నమ్మిన ఆదర్శం కోసం చివరి రక్తం బొట్టు వరకూ శ్రమించిన వాడి సర్మం చేసుకో లేక... రక్త సంబంధంతో ముడిపడ్డ ఆక్రందనతోగాని గ్రహించ లేక పోయిన మూర్ఖత్వం తనది!

పరీక్షలు రాస్తూ తమ పెళ్లికి రాని కారణంగా, యా రెండేళ్లలో తామే వెళ్లి వస్తూ... యిక్కడి కెప్పుడూ రాని అమ్మా నాన్నని చూడటం పడక పోవటం కారణంగా... వాళ్లని బంధువులుగా గాక సాటి మనుషులుగా గుర్తించి తన విద్యుక్త ధర్మాన్ని నెరవేర్చుకునే నిమిత్తం తనముందు చేయిచాచిన సత్యాన్నవహాస్యం పాలు చేసింది!

తండ్రి ప్రాణాల్ని తల్లి సౌభాగ్యాన్ని బలిపెట్టుకో జూసింది! "నిస్వార్థ భావంతో తానొకరికి చేసిన మేలు తిరిగి తనకే చెందుతుందన్న అమూల్య జీవిత సత్యాన్ని విస్మరించిన పిచ్చి దాన్ని నేనే... వెఱ్ఱిదాన్ని నేనే! మంచికీ, మానవతకూ పిచ్చి అని పేరు పెట్టిన తప్పిదం తనదే! నన్ను మన్నించి నా సత్యాన్ని కాపాడు ప్రభూ..."

అంటూ మనసారా వేడుకుంటున్న ఆమె కళ్లనుండి రాలిన నీటి బిందువులు రెండు... "సత్యం వద" "ధర్మం చర..." అంటున్నట్లుగా టప్ టప్ మంటూ... దివినుండి రాలిన రెక్కల్లా తళుకు లీనుతూ భువిని తాకాయి!

జీవితంలో అంతవరకూ చవిచూడని యేదో పరమార్థ భావం ప్రస్ఫుట మవుతూ... దివ్యలోకపు వాకిళ్ల గడియలేవో విడిపోతున్న అనుభూతి కలిగిందా నిశ్శబ్ద లోకంలో సరస్వతికి.



## ప్యాకింగ్ వైరుతో స్టాండు

స్టాండు తయారు చేయటానికి సుమారు 100 గ్రాముల వైరు పడుతుంది. 2 మీటర్ల వైరు ముందుగా కత్తిరించి మిగిలిన వైరును 10-25 అంగుళాల మధ్య సైజులలో ముక్కలుగా కత్తిరించాలి. తరువాత స్టాండు పై నుండి వాలుగైదు ముక్కలు పెడుతూ రెండు మీటర్ల బారు ముక్కతో చుడుతూ పైన పెట్టిన ముక్కలవే రెండవ కొనను స్టాండు పై మడిచి అదే వైరుతో చుట్టుకుంటూ మిగిలిన ముక్కలన్నిటిని స్టాండుకు అదే విధంగా చుట్టుకుంటూ రావాలి. ఇది అన్ని షాపులలోను, అన్ని రంగులలోనూ దొరుకుతుంది. ఈ స్టాండు రాత్రి పూట లైట్ల ముందు బాగా మెరుస్తూ వుంటుంది.

—పి. శారద

## తప్పు చేశానా?!

ఓ పత్రికల్లో 'ప్రశ్నలు – జవాబులు' శీర్షికకు ఓ యువకుడు ఇలా ఓ ప్రశ్న పంపాడు.

"నా వయసు ఇరవై. మొన్నో రోజు అర్ధ రాత్రి రెండింటికి ఇంటికి చేరుకున్నాను. నా తల్లిదండ్రులు నేనేదో పెద్ద తప్పిదం చేసినట్లుగా తిట్టారు. నిజంగా నే తప్పు చేశానా?"

"జ్ఞాపకం తెచ్చుకుందుకు ప్రయత్నించండి." అని సమాధానం ఇచ్చారు ఆ సంపాదకులు.

